ముగిసిన
దరఖాస్తుల గడువు

# పోలీస్ అప్లికేషన్స్..
# 13 లక్షలకు పైనే..

అభ్యర్థులు సుమారు
7 లక్షలు

- కొనసాగుతున్న 'గ్రూప్ -1' ప్రక్రియ
- 2 లక్షలు దాటిన దరఖాస్తులు
- పరీక్షల నిర్వహణ తేదీలపై కసరత్తు

**ఈఓ, తెలంగాణ బ్యూరో:** పోలీస్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో కీలక అంకం ముగిసింది. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియకు బ్రేక్ పడింది. గురువారం రాత్రి 10 గంటలకు అప్లికేషన్ల స్వీకరించే వెబ్ సైట్ లాక్ చేశారు. పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు అధికారుల లెక్కల ప్రకారం ఎస్ఐ, పోలీస్, ఎక్సైజ్ కానిస్టేబుల్, జైళ్లు, ఫైర్ డిపార్ట్ మెంట్ లో వివిధ పోస్టులకు 13 లక్షల అప్లికేషన్లు దాటినట్లు చెబుతున్నారు. దరఖాస్తుల వివరాలన్నీ శుక్రవారం అధికారికంగా వెల్లడించనున్నారు. యూనిఫాం సర్వీసు ఉద్యోగాల్లో మొత్తం 17,516 పోస్టులకు, సుమారు 7 లక్షల మందికిపైగా అప్లై చేసుకున్నట్లు తెలిసింది. వీరిలో కొందరు అభ్యర్థులు ఒకటి కంటే ఎక్కువ పోస్టులకు అప్లై చేసుకున్నారు. దీంతో అప్లికేషన్ల సంఖ్య అభ్యర్థులతో పోలిస్తే దాదాపు రెండింతలకు చేరింది. ఈ నెల 2 నుంచి దరఖాస్తుల స్వీకరణ మొదలైన విషయం తెలిసిందే. దరఖాస్తుల స్వీకరణ చివరి రోజున దాదాపు మరో లక్ష అప్లికేషన్లు వచ్చినట్లు తెలుస్తోంది.



## భారీగా అభ్యర్థులు

పోలీస్ ఉద్యోగాలకు గతంలో కంటే ఈసారి పోటీపడే అభ్యర్థులు భారీగా పెరిగారు. గతంలో కూడా పోలీస్ శాఖలో పోస్టులను ప్రకటించారు. కానీ, తొలిసారి, మళ్లీ పోలీస్ మంది అంతలో భర్తీ చేయలేదు. ఈ నేపథ్యంలో ఒకేసారి ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తొలి విడతలో పోలీస్, ఫైర్స్, రవాణా, జైళ్లు, ఫైర్ సర్వీసుల్లో మొత్తం 17,516 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు. ముందుగా ప్రకటించిన షెడ్యూలు ప్రకారం ఈ నెల 20వ తేదీ వరకు అప్లికేషన్ల గడువు ముగిసింది. అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు యూనిఫాం సర్వీస్ ఉద్యోగాలకు ప్రభుత్వం మరో రెండేండ్ల గరిష్ఠ వయో పరిమితి పెంచారు. దీంతో దరఖాస్తులకు 26వరకు గడువు పొడిగించడంతో.. దరఖాస్తుల సంఖ్య అంతకంతకు పెరిగిపోయింది. అప్లై చేసిన వారిలో మహిళా అభ్యర్థులు దాదాపు మూడు లక్షల మంది ఉన్నట్లు పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు అంచనా వేసింది. చివరి రోజున అభ్యర్థుల రద్దీ పెరుగుతుందని, అందుకే ఈ నెల 27న మధ్యాహ్నానికి మొత్తం అప్లికేషన్లు, అభ్యర్థుల సంఖ్యపై పూర్తి స్పష్టత వస్తుందని టీఎస్ పీఆర్ బీ వర్గాలు తెలిపాయి.

## పరీక్షా తేదీలపై కసరత్తు

పోలీస్ ఉద్యోగాల భర్తీ కోసం పరీక్షలు నిర్వహించే తేదీల ఖరారుపై పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు కసరత్తు చేస్తోంది. ఇప్పటికే తేదీలను పరిశీలిస్తున్నారు. అయితే, గ్రూప్ –1 ప్రిలిమినరీ కూడా నిర్వహించనుండటంతో.. టీఎస్ పీఎస్సీ అధికారులను కూడా సంప్రదిస్తున్నారు. దీంతో పాటుగా విద్యార్థులకు సంబంధించిన పరీక్షలు, రైల్వే, బ్యాంకు ఉద్యోగాల భర్తీ పరీక్షల వంటి వాటిని కూడా పరిశీలిస్తున్నారు. ఆగస్టులో పోలీస్ ఉద్యోగాల అభ్యర్థులకు ప్రిలిమ్స్ నిర్వహించే అవకాశం ఉంది. త్వరలోనే తేదీలను ప్రకటించనున్నారు.

## 2 లక్షలు దాటిన గ్రూప్ -1 అప్లికేషన్లు

ఇక టీఎస్ పీఎస్సీ నిర్వహిస్తున్న గ్రూప్ –1లో దరఖాస్తుల సంఖ్య రెండు లక్షలు దాటింది. 503 గ్రూప్ –1 ఉద్యోగాలకు నోటిఫికేషన్ వచ్చిన విషయం తెలిసిందే. గురువారం నాటికి 2,21,764 దరఖాస్తులు నమోదయ్యాయి. అయితే, త్వరలోనే గ్రూప్ –2 మరియు గ్రూప్ –4 వరకు ఉన్న ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్లు వచ్చే అవకాశాలుండటంతో, గ్రూప్ –1కు తక్కువ మంది అప్లై చేస్తున్నారు. తక్కువ పోస్టులు కూడా ఉండటంతో పోటీ పడే అభ్యర్థుల సంఖ్య తక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. అయి వచ్చే గురువారం నాటికి రెండు లక్షల దరఖాస్తులు దాటాయి. ఇక కొత్తగా 1,46,698 మంది నిరుద్యోగులు టీఎస్ పీఎస్సీ ఓటీఆర్ లో నమోదయ్యారు. మరో 3,03,681 మంది తమ ఓటీఆర్ ను అప్ డేట్ చేసుకున్నారు.